


నాయమ సంభ్రమము చెందియుండ చంక లోని కుర్రడు కెవ్వున నార్చి..."

"అదంతా నేను రాస్తాను. నువు టూకీగా కథ చెప్పు."

"మా యజమాని నాభార్యను చెర చేస్తాడు, ఆ పనిగుడు ఎదట. నా భార్య శరీరం తాలూకు వెచ్చదనం వాడి శరీరాన్ని మరింత మత్తెక్కిస్తుంది. దాని పటువైన రొమ్ములు వాడి రొమ్ముకు అదుముకుని, దాని నునుపైన తొడలు_"

"ఈ దిక్కుమాలిన వర్ణనంతా దేనికి? నాకా దాని గొడవే తెలియదనుకున్నావా ఏం? తరవాత?"

"అక్కడే నా భార్యకు మానభంగం అయే ముహూర్తాన ఇక్కడ దీపం ఆరిపోతుంది. నేను మరణిస్తాను. యజమాని నా భార్యను పట్టుకులాగటంలో పిల్లవాడు కిందపడి చచ్చిపోతాడు. యజమానిచేత పాతివ్రత్యం కోల్పోయి నాభార్య గుడి సెకువచ్చి నా శవంచుట్టూ ప్రదక్షిణం చేసి, పోయి దావిలోపడి మరణిస్తుంది."

"సరే, దోషగుణంతిగిలి మీ యజమాని మరణిస్తాడు. క్షమించు నీ కథ నాకొద్దు. నువ్వు వెళ్ళేటప్పుడు నీ తరవాత మనిషిని పంపించు."

* * *

ఈ వ్యాపారం సీతారామయ్యకు అంతకంతకూ రసికంగా కనిపించసాగింది. ఏ కథకుడూ ఇంతవరకు పాత్రలతో మాట్లాడినట్టు అతనెరుగడు. తను ఎన్నడూ మామూలు వ్యక్తులతో ఇంత తెలివిగా మాట్లాడి ఉండలేదు. మామూలు మనుషులతో మాట్లాడంకన్న పాత్రలతో సంభాషించటం చాలా తేలిగ్గా ఉంది.

ఒక్కసారిగా అయిదారుగురు వ్యక్తులు స్త్రీ పురుషులు తోసుకుంటూ లోపలికొచ్చారు.

